


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 16-09-2026 సంపుటి: 08 సంచిక 88 పేజీలు: 8 వెల: రూ 3-00


## అక్టోబర్ 3న 'పాన్-IIT AP సమ్మిట్ 2026': సీఎం చంద్రబాబు




విజయవాడ: 'స్వర్ణాంధ్ర 2047', 'వికసిత్ భారత్ 2047' లక్ష్యాల సాధనకు బలమైన బ్లూప్రింట్‌ను రూపొందించడమే లక్ష్యంగా అక్టోబర్ 3న విజయవాడలో 'పాన్-ఎమ ంఖ సమ్మిట్ 2026' నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధిలో యువతను భాగస్వాములను చేస్తూ, వారి ఆలోచనలు, ప్రతిభ, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు.'స్వర్ణాంధ్ర ప్రదేశ్' నిర్మాణంలో యువత శక్తి, సృజనాత్మక ఆలోచనలు, సాంకేతిక ఆవిష్కరణలే కీలక చోదక శక్తులని సీఎం పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని సాంకేతికంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు.ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ంఎ), క్వాంటమ్ కంప్యూటింగ్, డీప్‌టెక్, స్పేస్‌టెక్, క్లీన్ ఎనర్జీ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఈ రంగాల్లో పెట్టుబడులు, పరిశోధనలు, స్టార్టప్‌లను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రంలో కొత్త అవకాశాలను సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు తెలిపారు.

## ఆళ్ల నాని మృతిపై సీఎం చంద్రబాబు, లోకేశ్ దిగ్భ్రాంతి

అమరావతి, సెప్టెంబర్ 15: ఏపీ మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌గ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ఆళ్ల నాని మృతిపై సంతాపం తెలియజేశారు. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని(కాళీ కృష్ణ శ్రీనివాస్) హఠాన్మరణం నాకు తీవ్రగ్భ్రాంతి కలిగించింది. 56 సంవత్సరాల వయసులోనే గుండెపోటుతో దూరమవ్వడం బాధాకరం. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను. ఆళ్ల నాని ఆత్మకు శాంతిని చేకూర్చాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నాను' అంటూ ఎక్స్‌లో సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు.టీడీపీ నేత, మాజీ మంత్రి, 'ఆళ్ల నాని' గుండెపోటుతో మృతి చెందారనే సమాచారం తీవ్రగ్భ్రాంతికి గురిచేసిందని మంత్రి లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. వివాదాలకు దూరంగా, అందరితోనూ స్నేహపూర్వకంగా మెలిగే నాని స్మృతిలో నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు.

## ధనేకుల రామారావు పోరాటంతోనే రాజధాని నిలబడింది: సీఎం చంద్రబాబు

అమరావతి, సెప్టెంబర్15: రాజధాని అమరావతి జేఏసీ సభ్యుడు ధనేకుల రామారావు మృతి పట్ల సీఎం చంద్రబాబు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. రామారావు మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. రాజధాని అమరావతి ఉద్యమంలో మొదటి నుంచి ఆయన చురుగ్గా పాల్గొన్నారని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఈ పోరాటంలో భాగంగానే అక్రమ కేసులతో ఆయన జైలుకు వెళ్లారని వివరించారు. రామారావు లాంటి వారి పోరాటంతోనే రాజధాని అమరావతి నిలబడిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రామారావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అమరావతి రైతు, రాజధాని ఏంఅ సభ్యులు ధనేకుల రామారావు మృతి బాధాకరమని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. వారి సేవలు స్మరిస్తూ నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. అమరావతి రాజధాని ఉద్యమంలో ముందు నడిచి ఎన్నో కేసులు ఎదుర్కొన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. 40 రోజులు జైలులో నిర్బంధించిన ఒకే రాష్ట్రం – ఒకే రాజధాని అమరావతి అంటూ నినదించిన ధనేకుల రామారావు పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని మంత్రి నారా లోకేశ్ చెప్పారు.రాజధాని అమరావతి ఏర్పాటు కోసం ల్యాండ్ పూలింగ్‌కు మొదటిగా భూములిచ్చి.. ఆ ప్రాంత రైతులకు ధనేకుల రామారావు ఆదర్శంగా నిలబడ్డారని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ చెప్పారు. అమరావతి జేఏసీ సభ్యులు ధనేకుల రామారావు మృతికి ఆయన సంతాపం తెలిపారు. గత ప్రభుత్వంలో రైతుల ఉద్యమాన్ని ఆయన ముందుండి నడిపించారని గుర్తు చేసుకున్నారు. ధనేకుల రామారావు ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని మంత్రి నారాయణ పేర్కొన్నారు.



## ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తెలుగు రాష్ట్రాలకు అదనపు ఇళ్ల కేటాయింపు

ఢిల్లీ, సెప్టెంబర్ 15 : ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తెలుగు రాష్ట్రాలకు అదనపు ఇళ్లు కేటాయించినట్లు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రకటించారు. గతంలో కేటాయించిన ఇళ్లకు అదనంగా ఇళ్లను కేటాయించినట్లు వివరించారు. మొత్తం రెండు కోట్ల ఇళ్లలో ఏపీ, తెలంగాణకు ఐదు లక్షల ఇళ్లను కేంద్రప్రభుత్వం కేటాయించిందని చెప్పుకొచ్చారు. ఇందులో భాగంగా ఏపీకి మూడు లక్షల ఇళ్లు, తెలంగాణకు రెండు లక్షల ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, శివరాజ్ సింగ్ చౌహాన్‌కి పెమ్మసాని ధన్యవాదాలు తెలిపారు.ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.లక్ష 75 వేలను కేంద్రం కేటాయిస్తోందని పెమ్మసాని వెల్లడించారు. వైసీపీ హయాంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేటాయించిన ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో కేంద్రప్రభుత్వం లక్ష 75 వేల ఇళ్లను కేటాయిస్తే.. కేవలం 42 వేల ఇళ్లను నిర్మించారని ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఈ ఏడాది ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లను కేటాయించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం కోరిందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## హోంవర్క్ సున్నా, ఆరోపణలు వంద.. ఇదే ఆ ఛానల్ పరిస్థితి: మంత్రి అచ్చెన్న

అమరావతి, సెప్టెంబర్ 15: నిరుద్యోగుల అవకాశాలపై సాక్షి విషం చిమ్ముతోందని ఆంధ్రప్రదేశ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ఐదేళ్లపాటు ఒక్క వెటర్నరీ డాక్టర్ పోస్టును కూడా వైసీపీ భర్తీ చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం 160 వెటర్నరీ డాక్టర్ పోస్టుల భర్తీకి అనుమతిచ్చిందని వెల్లడించారు. ఉద్యోగాలు ఇస్తుంటే ఓర్వలేక.. తప్పుడు కథనాలతో అడ్డుకునే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అభ్యర్థులు కోరిన విధానాన్నే అమలు చేస్తే అక్రమమా? అని ప్రశ్నించారు. ఎనిమిదేళ్లుగా నియామకాలు జరగలేదని నిరుద్యోగుల సంఘం విజ్ఞప్తి చేసిందని తెలిపారు.ఈ



ఒక్కసారికి పాత వెయిటేజీ విధానంలో నియామకాలు చేపట్టాలని నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. ఉ.నా.ఓబ.ఔనీ.52 ప్రకారం మెరిట్, వెయిటేజీ ఆధారంగా నియామక విధానం ఉందన్నారు. ఃమీఇ మార్కులకు 60, ఓమీఇకు 10, కాంట్రాక్ట్ సేవలకు 10 మార్కుల వెయిటేజీ కేటాయించినట్లు తెలిపారు. అలాగే సీనియారిటీకి ప్రతి ఏడాదికి 4 మార్కుల చొప్పున వెయిటేజీ ఇవ్వనున్నట్లు చెప్పారు. గరిష్ఠంగా 20 మార్కుల వెయిటేజీ పొందే అవకాశం ఉంటుందన్నారు. తొలుత ఏపీపీఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి వెల్లడించారు. ంఖఖూఅకి ప్రస్తుత పని ఒత్తిడి కారణంగా వెయిటేజీ విధానంలో నియామకాలు చేపట్టడం సాధ్యం కాదన్నారు. ఉ.నా.ఓబ.ఔనీ.22 ద్వారా ఈ ఒక్కసారికి పశుసంవర్ధక శాఖ ద్వారా నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. భవిష్యత్ నియామకాలు ంఖఖూఅ పరీక్షా విధానంలోనే ఉంటాయని స్పష్టం చేశారు.సాక్షిలో చెప్పినట్టు ప్రస్తుతం డైరెక్టర్‌గా దామోదర్ నాయుడు లేరని అచ్చెన్నాయుడు చెప్పారు. ఒక మహిళా అధికారి ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. కనీసం డైరెక్టర్ ఎవరో తెలుసుకోకుండా కథనం రాస్తారా? అంటూ మండిపడ్డారు. 'హోంవర్క్ సున్నా.. ఆరోపణలు వంద.. ఇదే సాక్షి పరిస్థితి' అని విమర్శించారు. ఉద్యోగాలు ఇవ్వడం తమ విధానమని.. ఉద్యోగాలకు అడ్డుపడటం వైసీపీ విధానమని వ్యాఖ్యానించారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయొద్దని వైసీపీకి హితవు పలికారు. యువతకు న్యాయం చేసే విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## గుండెపోటుతో ఆళ్ల నాని మృతి



ఏలూరు, సెప్టెంబర్ 15, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఏపీ మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. విశాఖలోని తన నివాసంలో ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించేలోపే ప్రాణాలు విడిచారు. ఆయన ఆకస్మిక మృతి వార్త ఏలూరు నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాలను, పార్టీ శ్రేణులను తీవ్రగ్భ్రాంతికి గురిచేసింది. ఆళ్ల నాని వయసు 56 సంవత్సరాలు. 1969లో ఏలూరులోని శనివారపుపేటలో జన్మించారు.ఏలూరు సి.ఆర్.రెడ్డి కాలేజీలో ఇంటర్మీడియట్, ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో బీకామ్ పూర్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన ఆళ్ల నాని, 2004లో తొలిసారిగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత 2009లో కూడా కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2013లో కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పి వైసీపీలో చేరారు. 2017లో వైసీపీ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2019లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం డిప్యూటీ సీఎంగా.. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలను నిర్వహించారు. గత ఎన్నికల తర్వాత వైసీపీని వీడిన ఆయన 2025 ఏప్రిల్ లో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆళ్ల నాని మృతి పట్ల ఏపీకి చెందిన రాజకీయ నేతలు సంతాపం ప్రకటిస్తున్నారు. ఏలూరులో ఆయన భౌతికకాయాన్ని దర్శించుకునేందుకు అనుచరులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

చంద్రబాబు తీవ్రగ్భ్రాంతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, టీడీపీ నేత ఆళ్ల నాని (కాళీ కృష్ణ శ్రీనివాస్) అకాల మరణం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేవలం 56 సంవత్సరాల వయసులోనే గుండెపోటుతో ఆళ్ల నాని దూరమవడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ మేరకు చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా తన సంతాప సందేశాన్ని పంచుకున్నారు. ఆళ్ల నాని గారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నానని తన పోస్టులో పేర్కొన్నారు.కాగా, ఆళ్ల నాని ఇవాళ విశాఖపట్నంలో గుండెపోటుకు గురై హఠాత్తుగా కన్నుమూసిన విషయం తెలిసిందే. ఆయన మృతి వార్త తెలియగానే రాజకీయ వర్గాల్లో విషాదం నెలకొంది.




# సంపాదకీయం

బుధవారం 16-09-2026

## అనవసర వివాదాలతో బ్రిక్స్...

ఢిల్లీ వేదికగా జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన అధికారిక గాలా డిన్నర్ మెనూ ప్రస్తుతం రాజకీయంగా పెద్ద దుమారమే రేపుతోంది. ప్రపంచ దేశాల అధినేతలను ఆహ్వానించి ఇచ్చిన ఈ విందులో పూర్తిగా శాకాహార వంటకాలను మాత్రమే వడ్డించడంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు ప్రారంభించారు. దేశంలో సుమారు 80 శాతం మంది మాంసాహారులే ఉన్నారంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. ఈ విందులో సాంప్రదాయ భారతీయ రుచులను ప్రతిబింబించేలా మిల్లెట్లు, వివిధ ప్రాంతీయ వెజిటేరియన్ వంటకాలను ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రదర్శించింది. ప్రసిద్ధి చెందిన రకరకాల శాఖాహార వంటకాలతో పాటు ప్రత్యేక డిజర్ట్లను ఈ మెనూలో చేర్చారు. అయితే అంతర్జాతీయ అతిథుల కోసం ఏర్పాటు చేసిన ఈ విందులో కేవలం శాఖాహారానికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడంపై రాహుల్ గాంధీ పరోక్షంగా వ్యంగ్యాస్త్రాలు విసిరారు. రికార్డు కోసం చెబుతున్నా.. 80 శాతం మంది భారతీయులు మాంసాహారులే. భారతీయ నాన్-వెజ్ ఆహారం చాలా రుచికరంగా ఉంటుంది.. నా సోదరి ప్రియాంక చేసే చోలే భటూరే లాగానే అంటూ రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ఒక ఫొటోను షేర్ చేస్తూ సెటైర్లు వేశారు. అంతర్జాతీయ వేదికలు , సదస్సుల సమయంలో భారతదేశపు గొప్పతనాన్ని, విభిన్న సంస్కృతులను ప్రతిబింబించేలా ఆహార మెనూ ఉన్నప్పటికీ, దీనిపై కాంగ్రెస్ పార్టీ అనవసరమైన వివాదం సృష్టిస్తోందని అధికార బీజేపీ మండిపడింది. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తదితర బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బ్రిక్స్ దేశాల అధినేతలకు వడ్డించిన ఆహారంపై కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేయడం నమ్మశక్యంగా లేదని, రుచికరమైన, పోషక విలువలు కలిగిన భారతీయ శాకాహార వంటకాలను విదేశీ అతిథులు ఎంతో ఆస్వాదించారని అంటున్నారు. దేశం గర్వించదగిన అంతర్జాతీయ సదస్సును విజయవంతం చేయడంపై దృష్టి పెట్టాల్సింది పోయి, కేవలం డైనింగ్ టేబుల్ మెనూపై వివాదం రాజేయడం విపక్షాల సంకుచిత రాజకీయాలకు నిదర్శనమని కమలనాథులు విమర్శిస్తున్నారు. మరో వైపు బ్రిక్స్ దేశాల మధ్య మరింత లోతైన సహకారం అవసరమని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సు రెండో, చివరి రోజు ఆయన ప్రసంగించారు. ప్రపంచ వ్యవహారాలను శక్తి ఆధారంగా నిర్దేశించే విధానం సరికాదంటూ 'బలవంతుడిదే రాజ్యం అనే తర్కం చెల్లదని, దానిని చాలా కాలం క్రితమే విస్మరించి ఉండాల్సింది' అని అన్నారు. ఈ సందర్భంగా కృత్రిమ మేధ, వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, తయారీ, సాంకేతిక ప్రతిభకు సంబంధించి ఐదు కార్యక్రమాలను జిన్‌పింగ్ ప్రకటించారు. కృత్రిమ మేధ రంగంలో సహకారాన్ని పెంచేందుకు బ్రిక్స్ ఏఐ ఓపెన్ సోర్స్ కమ్యూనిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ప్రత్యేక ఏఐ సదస్సులు, శిక్షణ కోర్సులు నిర్వహించాలని సూచించారు. వాణిజ్యం, పెట్టుబడుల రంగంలో బ్రిక్స్ ప్రత్యేక ఆర్థిక మండలి భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని చైనా ప్రతిపాదించింది. వచ్చే ఏడాది బ్రిక్స్ సేవల వాణిజ్య ఫోరమ్‌ను చైనాలో నిర్వహించనున్నట్లు తెలిపింది. డిజిటల్ ఎకోసిస్టమ్ క్లౌడ్ ప్లాట్‌ఫామ్ ద్వారా సభ్యదేశాల సమన్వయాన్ని పెంచాలని జిన్‌పింగ్ సూచించారు. సైన్స్, టెక్నాలజీలో మరింత అభివృద్ధి కోసం బ్రిక్స్ ఇంజినీర్ కల్టివేషన్ అలయన్స్‌ను ఏర్పాటు చేయాలని జిన్‌పింగ్ ప్రతిపాదించారు. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు, గ్లోబల్ సౌత్ దేశాలతో ఉన్న సన్నిహిత సంబంధాలను బ్రిక్స్ దేశాలు ఉపయోగించుకుని సరఫరా గొలుసులను పరిరక్షించాలని, సమగ్ర మార్కెట్‌ను అభివృద్ధి చేయాలని జిన్‌పింగ్ అన్నారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు సమావేశంలో ప్రసంగించిన జిన్‌పింగ్.. 'నియమాలు లేని ప్రపంచం ట్రాఫిక్ లైట్లు లేని కూడలి లాంటిది. అక్కడ గందరగోళం. అస్తవ్యస్త పరిస్థితులు దాదాపు ఖాయంగా ఉంటాయి' అని అన్నారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో చట్టబద్ధ పాలనను సమిష్టిగా కాపాడాలని గ్లోబల్ సౌత్ దేశాలకు జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన కలిగిస్తున్న పశ్చిమాసియా పరిణామాలపై బ్రిక్స్ దేశాలు తమ వైఖరిని స్పష్టం చేశాయి. ఎలాంటి అంతర్జాతీయ సమస్యనైనా సైనిక చర్యల ద్వారా పరిష్కరించలేమని పేర్కొన్నాయి. సమస్యలను పరిష్కరించేందుకు నిరంతర చర్చలు, దౌత్యపరమైన ప్రయత్నాలే ప్రధాన మార్గాలని తేల్చిచెప్పాయి. ఏకపక్ష సైనిక చర్యలకు వ్యతిరేకంగా బ్రిక్స్ దేశాలు తమ ఆందోళనను వ్యక్తం చేశాయి. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం అన్ని దేశాలు దౌత్య మార్గాలను అనుసరించాలని పిలుపునిచ్చాయి. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సమగ్ర సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని బ్రిక్స్ దేశాలు స్పష్టం చేశాయి. ప్రస్తుత ప్రపంచ వాస్తవాలకు అనుగుణంగా అంతర్జాతీయ సంస్థల్లో ప్రాతినిధ్యం, నిర్ణయాధికార వ్యవస్థల్లో మార్పులు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాయి. భద్రతా మండలి సంస్కరణల అంశాన్ని బ్రిక్స్ సదస్సులో భారత్ మరోసారి బలంగా ప్రస్తావించింది. భారత్ నేతృత్వంలో జరిగిన ఈ సదస్సులో 'మానవాభివృద్ధే ప్రథమం.. ప్రజల సంక్షేమమే ధ్యేయం' అనే దృక్పథానికి ప్రాధాన్యం ఇచ్చారు. బ్రిక్స్ కూటమి విస్తరిస్తున్న కొద్దీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అంశాలపై మరింత దృష్టి పెట్టాలని నిర్ణయించారు. ఆర్థిక ప్రగతితో పాటు ఆరోగ్యం, ఆహార భద్రత, ఇంధన భద్రత, ప్రజల సంక్షేమం వంటి అంశాలను కూడా అభివృద్ధిలో కీలక భాగాలుగా చూడాలని డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లపైనా బ్రిక్స్ దేశాలు ఉమ్మడి వైఖరిని ప్రకటించాయి. ప్రపంచ సరఫరా వ్యవస్థలను మరింత బలోపేతం చేయడం, ఆహార-ఇంధన భద్రతను పెంచడం వంటి అంశాలపై సహకారాన్ని విస్తరించాలని నిర్ణయించాయి. అలాగే సభ్య దేశాల మధ్య స్థానిక కరెన్సీల వినియోగం ద్వారా వాణిజ్యాన్ని ప్రోత్సహించడం, డిజిటల్ రంగంలో సహకారాన్ని మరింత పెంచడం వంటి అంశాలకు కూడా ప్రాధాన్యం ఇచ్చారు.

## యూకేను వీడుతాం.. చారిత్రక ఒప్పందంపై స్కాట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్ సంతకాలు..!

యునైటెడ్ కింగ్‌డమ్ లో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. స్కాట్లాండ్ వేల్స్ నార్తర్న్ ఐర్లాండ్ లలోని ప్రధాన జాతీయవాద పార్టీల నేతలు ఒక్కతాటిపైకి వచ్చారు. తమ దేశాలకు స్వయం నిర్ణయాధికారం ఉందని స్పష్టంచేస్తూ ఒక చారిత్రక ఒప్పందంపై సంతకాలు చేశారు. రాజ్యాంగపరమైన మార్పులకు బ్రిటిష్ ప్రభుత్వం సిద్ధం కావాలని వారు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ పరిణామం యూకే రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నిన్న కార్డిఫ్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ చారిత్రక ఒప్పందం కుదిరింది. స్కాట్లాండ్ ఫస్ట్ మినిస్టర్, ఎస్ఎన్‌పీ నేత జాన్ స్విన్నీ, వేల్స్ ఫస్ట్ మినిస్టర్, ప్లాయిడ్ క్రిమ్రి పార్టీ అధినేత రూన్ ఆప్ ఇయర్వర్త్, నార్తర్న్ ఐర్లాండ్ ఫస్ట్ మినిస్టర్, సిన్ ఫెయిన్ పార్టీకి చెందిన మిషెల్ ఓ 'నీల్ ఈ 'మెమొరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ పై సంతకాలు చేశారు. ఈ సమావేశంలో సిన్ ఫెయిన్ పార్టీ అధ్యక్షురాలు మేరీ లౌ మెక్‌డొనాల్డ్ కూడా పాల్గొన్నారు. యూకే వ్యాప్తంగా రాజకీయ వాతావరణం మారుతోందని, తమ దేశాల భవిష్యత్తును నిర్ణయించుకునే హక్కు తమ ప్రజలకు ఉందని ఈ ఒప్పందంలో వారు స్పష్టంచేశారు. ప్రజాస్వామ్యాన్ని అడ్డుకునే హక్కు ఏ వెస్ట్‌మిన్‌స్టర్ (బ్రిటిష్) ప్రభుత్వానికీ లేదని, వెస్ట్‌మిన్‌స్టర్ పాలనకు కాలం చెల్లిందని ఈ ఒప్పంద పత్రంలో పేర్కొన్నారు. యూకేలోని మూడు దేశాల్లోనూ స్వాతంత్ర్యం కోరుకునే ఫస్ట్ మినిస్టర్లు ఏకకాలంలో అధికారంలో ఉండటం ఇదే



మొదటిసారని వారు గుర్తుచేశారు. ఆర్థిక వ్యవస్థ, ఇంధన రంగాల్లో పరస్పర సహకారం పెంచుకోవాలని, తమ దేశాల భవిష్యత్తు యూరోపియన్ యూనియన్‌తోనే ముడిపడి ఉందని వారు అభిప్రాయపడ్డారు. అయితే ఈ కూటమిలోని పార్టీలకు వేర్వేరు లక్ష్యాలు, ప్రాధాన్యతలు ఉన్నాయి. స్కాట్లాండ్ స్వాతంత్ర్యం కోసం మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని స్కాటిష్ నేషనల్ పార్టీ కోరుతోంది. 2014లో జరిగిన రిఫరెండంలో 45% ప్రజలు యూకేకు వ్యతిరేకంగా, 55% మంది యూకేలోనే కొనసాగేందుకు మొగ్గు చూపారు. దాంతో రెఫరెండం వీగిపోయింది. ఇక నార్తర్న్ ఐర్లాండ్‌ను రిపబ్లిక్ ఆఫ్ ఐర్లాండ్‌తో విలీనం చేయాలని 'గుడ్ ఫ్రైడే ఒప్పందం' కింద సిన్ ఫెయిన్ పార్టీ పోరాడుతోంది. వేల్స్ స్వాతంత్ర్యానికి ప్లాయిడ్ క్రిమ్రి పార్టీ మద్దతిస్తున్నా, రిఫరెండం కోసం నిర్దిష్ట కాలపరిమితిని ప్రకటించలేదు. కాగా ఈ మూడు చేశాల చారిత్రక ఒప్పందానికి బ్రిటిష్ ప్రధాని ఆండీ బర్న్‌హామ్ ప్రభుత్వం పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు. యునైటెడ్ కింగ్‌డమ్ ఐక్యతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రస్తుతం దేశంలో నెలకొన్న జీవన వ్యయ సంక్షోభాన్ని పరిష్కరించడంపైనే దృష్టి సారించామని ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. మరోవైపు ఈ ఒప్పందంలో మిషెల్ ఓ'నీల్ పాల్గొనడాన్ని నార్తర్న్ ఐర్లాండ్‌లోని డెమోక్రటిక్ యూనియనిస్ట్ పార్టీ వంటివి విమర్శించాయి. ఇదిలావుంటే ఈ ఒప్పందానికి తక్షణ చట్టపరమైన బలం లేనప్పటికీ, యూకేలో రాజ్యాంగపరమైన సమస్యలను సజీవంగా ఉంచడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## డొనాల్డ్ ట్రంప్ మా గ్యారెంటీ స్కీమ్స్‌ను కాపీ కొడుతున్నారు: డీకే శివకుమార్..



బెంగళూరు: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలు ప్రజల్లో మంచి ఆదరణ పొందాయని సీఎం పేర్కొన్నారు. ఇప్పుడు ట్రంప్ కూడా కాంగ్రెస్ హామీలనే కాపీ కొడుతున్నారని అన్నారు. తమ ప్రభుత్వ సంక్షేమ పథకాలు 'బ్లాక్‌బస్టర్' అయ్యాయని శివకుమార్ వ్యాఖ్యానించారు. బెంగళూరులో ఇవాళ (మంగళవారం) డీకే శివకుమార్ మాట్లాడుతూ.. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలతో ప్రజలకు ప్రయోజనం కలుగుతోందని అన్నారు. ఇదే సమయంలో అమెరికా రాజకీయాల్లో ట్రంప్ తాజాగా చేసిన ఓ హామీని ఆయన ప్రస్తావించారు. నవంబర్‌లో జరిగే మిడ్‌టర్మ్ ఎన్నికల్లో రిపబ్లికన్లు ప్రతినిధుల సభ, సెనెట్‌పై ఆధిపత్యాన్ని కొనసాగిస్తే.. ప్రతి వయోజన అమెరికన్‌కు 5,000 డాలర్ల చొప్పున 'డివిడెండ్' అందిస్తామని ట్రంప్ ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. దీంతో కాంగ్రెస్ హామీలను ఆయన కాపీ కొడుతున్నారని శివకుమార్ చెప్పుకొచ్చారు. కాగా, ఐర్లాండ్‌లో గత ఆదివారం ట్రంప్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రిపబ్లికన్లు గెలిస్తే ప్రతి వయోజనుడికి 5,000 డాలర్లు ఇవ్వడం సాధ్యమేనని చెప్పారు. అమెరికా ప్రభుత్వం భారీ మొత్తంలో ఆదాయం సమీకరిస్తోందని, అందువల్ల ఈ డబ్బు చెల్లింపు పెద్ద సమస్య కాదని అన్నారు. గతంలో డల్లాస్‌లో జరిగిన రిపబ్లికన్ పార్టీ సమావేశంలో ట్రంప్ తొలిసారి ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాలోకి భారీగా ఆదాయం వస్తోందని, దీంతో ప్రజలకు 5,000 డాలర్లు చెల్లించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ డీకే శివకుమార్ పైవిధంగా స్పందించారు.

## పిల్లలపై లైంగిక వేధింపుల కేసులు..

### పోలీసులకు సమాచారం ఇవ్వనున్న మెటా..

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పిల్లల భద్రతపై కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచుతున్న నేపథ్యంలో మెటా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో పిల్లలపై లైంగిక వేధింపులు, భద్రతకు సంబంధించిన కేసులను సంబంధిత దర్యాప్తు సంస్థలకు నివేదించేందుకు మెటా అంగీకరించింది. ప్రభుత్వ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. పిల్లల ఆన్‌లైన్ భద్రత అనేది భారత్‌లో పనిచేస్తున్న ప్రతి సోషల్ మీడియా సంస్థకు తప్పనిసరి అని, రాజీపడలేని అంశమని అని కేంద్రం స్పష్టం చేసిందితాజాగా మెటా తీసుకున్న నిర్ణయం పిల్లలకు సోషల్ మీడియాను మరింత సురక్షితంగా మార్చే దిశలో తొలి అడుగు మాత్రమేనని ప్రభుత్వం పేర్కొంది. ఇంకా చాలా చర్యలు తీసుకోవాల్సి ఉందని తెలిపింది. ఇకపై మెటా తమ ప్లాట్‌ఫామ్‌లలో పిల్లలపై లైంగిక దాడికి సంబంధించిన కంటెంట్ లేదా కార్యకలాపాలను గుర్తించినప్పుడు అధికారులకు సమాచారం అందించనుంది. వీడియోలు లేదా ఫొటోలు అప్‌లోడ్ అవుతున్న సమయంలోనే




అనుమానాస్పద కంటెంట్‌ను గుర్తించేందుకు ఇమేజ్-మ్యాచింగ్ టెక్నాలజీ, ఏఐ, మెషిన్ లెర్నింగ్ వంటి విధానాలను మెటా ఉపయోగిస్తోంది పిల్లలకు సంబంధించిన లైంగిక దాడి కంటెంట్ విషయంలో కేంద్రం ఇటీవల మరింత కఠినంగా వ్యవహరిస్తోంది సోషల్ మీడియా సంస్థలు కేవలం ఫిర్యాదు వచ్చిన తర్వాత స్పందించడం కాకుండా, హానికరమైన కంటెంట్‌ను ముందుగానే గుర్తించి తొలగించే వ్యవస్థలను బలోపేతం చేయాలని ప్రభుత్వం కోరుతోంది. ఇటీవల మెటాపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఔఊఖీఅ) కూడా సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలకు నోటీసులు జారీ చేసింది.

## సుప్రీంకోర్టులో హైడ్రాకు భారీ షాక్



హైడ్రాకు కోర్టుల నుంచి మొట్టికాయలు పడుతూనే ఉన్నాయి. తాజాగా సుప్రీంకోర్టులో హైడ్రాకు బిగ్ షాక్ తగిలింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. వార్తాపత్రిక చందాహైదరాబాద్ ? మల్కాజిగిరి పరిధిలోని లోతుకుంటలో సర్వే నంబర్లు 1, 2లో ఉన్న 40 ఎకరాల భూమిపై గత కొంతకాలంగా ప్రభుత్వానికి, శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థకు మధ్య వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో కంటోన్‌మెంట్‌లోని 40 ఎకరాల భూమి తెలంగాణ ప్రభుత్వానికి చెందినదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పిటిషన్ వేసింది. అయితే ఆ భూమి శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్‌కు చెందిందిగా హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ క్రమంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు కాంగ్రెస్ సర్కార్ వేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. గతంలో ఇదే కేసులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

## ఎయిర్ ఇండియా సీఈవోకు సమన్లు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం



ఢిల్లీ: ఇమ్మిగ్రేషన్‌ప్రక్రియను పూర్తి చేయకుండానే ముగ్గురు ఇటాలియన్లను ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానం ఎక్కడానికి అనుమతించారనే ఆరోపణలపై ఎయిరిండియా సీఈవోకు మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ షోకాజ్ నోటీస్ జారీ చేసింది. ముగ్గురు ప్రయాణికులు అమృత్‌సర్ నుంచి ఢిల్లీకి సెప్టెంబర్ 4న వచ్చారు. వారు ఎలాంటి ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ లేకుండానే ఢిల్లీ నుంచి మ్యూనిచ్‌కు వెళ్లే లుఫ్తాన్సా ఫ్లైట్ ఎక్కారు. విషయం తెలిసి దీనిపై చర్చించేందుకు హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నేతృత్వంలో సీనియర్ అధికారులు, స్టేక్‌హోల్డర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆ ముగ్గురు ప్రయాణికులకు ఢిల్లీకి వెళ్లే ఎయిరిండియా విమానం, మ్యూనిచ్‌కు వెళ్లే లుఫ్తాన్సా విమానం రెండింటికి అమృత్‌సర్‌లో బోర్డింగ్ పాస్ జారీ చేశారు. ఎయిరిండియా ప్రవేశపెట్టిన 'హబ్ అండ్ స్పోక్ (ఊబీఎ-జీనిట-ాజూనీనివ)' విధానంలో అమృత్‌సర్ విమానాశ్రయం ఒకటి. దీని ప్రకారం విమానం బయలుదేరే విమానాశ్రయంలోనే ఇమ్మిగ్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా విదేశాలకు ప్రయాణించవచ్చు. ఇంటర్నేషనల్ విమానం వెళ్లే విమానాశ్రయంలో కేవలం భద్రతా తనిఖీని పూర్తి చేసుకుని విమానం ఎక్కుతారు. ఇక్కడ అమృత్‌సర్ స్పోక్‌గా, ఢిల్లీ హబ్‌గా ఉంటుంది. ఈ ముగ్గురి ఇటాలియన్ ప్రయాణికుల విషయంలో ఢిల్లీ విమానంతో పాటు మ్యూనిచ్ వెళ్లే లుఫ్తాన్సా విమానం కోసం అమృత్‌సర్‌లోనే బోర్డింగ్ పాస్‌లు జారీ అయ్యాయి. అయితే ఆ రెండు విమానాలు హబ్ అండ్ స్పోక్ విధానంలోకి రావు. కాబట్టి వారు లుఫ్తాన్సా విమానం ఎక్కే ముందు ఇమ్మిగ్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. విమానయాన సంస్థలో భద్రత, నిబంధనలు పాటించడం, జవాబుదారీతనం వంటి వాటిపై ఎయిరిండియా ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ (ఓ సమావేశంలో చెప్పారు. ఇలా ఆయన చెప్పిన కొద్దిరోజులకే ఈ ఘటన జరగడంతో చర్చనీయాంశంగా మారింది.

## నార్నూర్, గాదిగూడ మండలాల అభివృద్ధికి సహకరించాలి : ఎమ్మెల్యే కోవ లక్ష్మి

నార్నూర్, సెప్టెంబర్ 15 : నార్నూర్, గాదిగూడ మండలాల అభివృద్ధికి సహకరించాలని ఆసిఫాబాద్ నియోజక వర్గం ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షాను కోరారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం జామాడ, బలాన్ పూర్ గ్రామాలను జిల్లా కలెక్టర్ తో కలిసి పర్యటించారు. నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి నీ, పంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నార్నూర్, గాదిగూడ మండలం పరిధిలో తలెత్తిన సమస్యల పరిష్కారానికి తనతో పాటు జిల్లా కలెక్టర్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు. అనంతరం భూ భారతిలో భాగంగా రైతులకు పట్టాలు అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజార్షి షా మాట్లాడుతూ.. ప్రతి సమస్య దశలవారీగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెస్రం చందుర్ షావ్, తహసీల్దార్ జాడి రాజా లింగం, డిఎల్‌పిఓ ప్రభాకర్, ఎంపీడీవో పుల్లారావు, ఆర్డబ్ల్యూఎస్ డీ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి ఆకాష్, సిడిపిఓ శారద, ఎంఈఓ మనోహర్, సార్ మేడి మెస్రం దగ్గు పటేల్, ఆయా శాఖల అధికారులు, నాయకులు ఉన్నారు.



## రేపు షష్టి సందర్భంగా సుబ్రమణ్య స్వామికి విశేష పూజలు..

విభారే న్యూస్ సెప్టెంబర్ 15 కర్నూలు జిల్లా ప్రతినిధి..జయ గురు దత్త శ్రీ గురు దత్తశ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో శ్రీ సూర్య నారాయణ స్వామి దేవాలయంలో గురువారం 17.09.2026 షష్ఠి ఈ సందర్భంగా శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి వారికి అత్యంత



విశేషంగా పూజలు, అర్చనలు,కందుల హరతులు, సర్ప సూక్త విధానంగా పంచామృత అభిషేకాలు జరుగును. వివాహ సమస్యలు, భూ సమస్యలు, సంతాన సమస్యలు ఉన్నవారు ఈరోజు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆరాధన ద్వారా తమ సమస్యలను దూరం చేసుకోగలరు..ఈ రోజు స్వామి వారి ఆరాధన విశేష ఫలితాన్నిస్తుంది..భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.అభిషేకం - 200/-మాస పూజ - 300/-నిత్య పూజ - 3000/-సంప్రదించండి :-శ్రీధర్ శర్మ - 7995202082గూగుల్ పే ఫోన్ పే నెంబరు..8896123777 ఆఫీసు ల్యాండ్ ఫోను నెంబరు.08518-234388.

## చెరువు కట్ట వద్ద నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 15: నంద్యాల పట్టణంలో శుక్రవారం నిర్వహించనున్న వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువు కట్ట వద్ద మున్సిపల్ అధికారులు పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న చెరువు కట్టను పరిశీలించి, నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పక్కాగా చేయాలని సిబ్బందికి సూచించారు.నిమజ్జన ప్రాంతంలో పారిశుధ్యం, చెత్త తొలగింపు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, కార్యక్రమం పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచడంతో పాటు, నిమజ్జన ఘాట్ పరిసరాల్లో పారిశుధ్య చర్యలు నిరంతరం కొనసాగించాలని సూచించారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఎం.ఈ. నాగభూషణం రెడ్డి, డీఈలు పవన్ కుమార్, రసూల్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు విక్రమ్, శభరిష్, శానిటేషన్ సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణ, శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో నిందితుడికి ఏడాది జైలు---



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 15: సంజామల పోలీస్‌స్టేషన్ పరిధిలో 12 ఏళ్ల బాలికను గుడి వద్దకు పిలిచి కారులో తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడు బోయ బాలకృష్ణకు న్యాయస్థానం ఏడాది జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధించింది.2023 మార్చి 12న బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు సంజామల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అప్పటి ఎస్ఐ ఎం.ప్రతాప్ దర్యాప్తు పూర్తి చేసి సాక్షుల వాంగ్మూలాలు, సాంకేతిక ఆధారాలు సేకరించి పకడ్బందీగా చార్జిషీట్ దాఖలు చేశారు. జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ పర్యవేక్షణలో, డీఎస్పీ శ్రీనివాసరావు సూచనలతో కేసు విచారణ కొనసాగింది. కోర్టు కానిస్టేబుల్ మదన్‌గోపాల్ సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చి శిక్ష విధించింది.కేసులో శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, కోర్టు కానిస్టేబుల్‌ను జిల్లా ఎస్పీ అభినందించారు.

## పింఛన్ గడువు పెంచాలి--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 15 : కొత్త పింఛన్ల దరఖాస్తులకు ప్రభుత్వం ఇచ్చిన గడువు తక్కువగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వైసీపీ నాయకుడు సన్నల సాయిరాం రెడ్డి తెలిపారు. అవసరమైన ధ్రువపత్రాలు సేకరణ, వరుసగా మూడు రోజులు ప్రభుత్వ సెలవులు, సర్వర్ సమస్యలు, సదరం ధ్రువపత్రాల్లో తప్పులు, గృహ మ్యాపింగ్ సమస్యలతో దరఖాస్తుదారులు ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పింఛన్ల దరఖాస్తు గడువును ఈ నెలాఖరు వరకు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నరసింహ యువరాజ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్లకు పురస్కారాలు.. ఘన సత్కారం--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 15: భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని జాతీయ ఇంజనీర్ల దినోత్సవాన్ని నంద్యాలలో పంచాయతీరాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్, డిప్లమా ఇంజనీర్ల సంఘం, సచివాలయ ఇంజనీర్ల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రామకృష్ణ పీజీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.విజయ బ్లడ్ బ్యాంక్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 30 మంది ఇంజనీర్లు రక్తదానం చేశారు. ఉత్తమ సేవలు అందించిన ఏడుగురు అసిస్టెంట్ ఇంజనీర్లు, 29 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ప్రశంసా పత్రాలు, పురస్కారాలు అందజేశారు. క్రికెట్, షటిల్, చెస్, క్యారమ్స్ పోటీల విజేతలకు బహుమతులు అందించారు.నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘురామిరెడ్డి, విశ్రాంత ఇంజనీర్లు మురహరి రావు, పి. రాముడులకు జాతీయ ఇంజనీర్ల దినోత్సవ పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. నవజీవన్ బదిరుల పాఠశాలకు క్రీడా పరికరాల కోసం రూ.12 వేల విరాళం అందించారు.ఈ సందర్భంగా రఘురామిరెడ్డి మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో యువ ఇంజనీర్లు జాతి నిర్మాణంలో అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ తదితరులు ఇంజనీర్ల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఇంజనీర్ సంఘాల ప్రతినిధులు, ఇంజనీర్లు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


## నైపుణ్య లక్ష్యాలు పూర్తి చేయాలి--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 15: జిల్లాలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో వృత్తి నైపుణ్యం, ఉపాధి శిక్షణ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వం నిర్దేశించిన నైపుణ్య శిక్షణ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నైపుణ్య శిక్షణకు అర్హులైన యువతను గుర్తించి శిక్షణ అందించడంతో పాటు, శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలతో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ధోన్ పారిశ్రామిక శిక్షణ సంస్థల సముదాయానికి అనుసంధానం చేసేందుకు అర్హత కలిగిన పరిశ్రమలను గుర్తించాలని సూచించారు.నిరుద్యోగ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించేలా ఉద్యోగ మేళాలను సమర్థవంతంగా నిర్వహించాలని, నిర్మాణ



కార్మికుల శిక్షణ కోర్సుల లక్ష్యాలను కూడా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఫార్మసీ, ఇంజినీరింగ్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులందరి నైపుణ్యం పోర్టల్‌లో నమోదు ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థుల నైపుణ్యాలు, ఉపాధి ఆసక్తులకు అనుగుణంగా భవిష్యత్తులో శిక్షణ, ఉద్యోగ అవకాశాలను అనుసంధానం చేసేందుకు పోర్టల్‌ను వినియోగించుకోవాలని తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళిక--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 15: ప్రజాప్రతినిధుల సూచనలు, స్థానిక అవసరాలు, ఆర్థిక వనరులను పరిగణనలోకి తీసుకుని నియోజకవర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు.తలసరి ఆదాయం, జిల్లా ఉత్పత్తి పెంపునకు వ్యవసాయం, ఉద్యానవనం, పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు, సేవలు, పర్యాటక రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్థానిక వనరుల ఆధారంగా ఉపాధి అవకాశాలు పెంచాలని, ప్రజాప్రతినిధులతో సమన్వయంతో ప్రాధాన్యతా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు.

## నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 15: వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, అధికారులను ఆదేశించారు.ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని వెలుగోడు, ఆత్మకూరు, పాములపాడు, జూపాడుబంగ్లా ప్రాంతాల్లోని వినాయక నిమజ్జన ఘాట్‌లు, ఊరేగింపు మార్గాలను ఎస్పీ మంగళవారం స్వయంగా పరిశీలించారు. ఘాట్‌ల వద్ద భద్రతా ఏర్పాట్లు, ప్రజల రాకపోకలు, వాహనాల నియంత్రణ, పోలీస్ బందోబస్తుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.నిమజ్జన ఘాట్‌ల వద్ద నిరంతరం పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, రద్దీని క్రమబద్ధీకరిస్తూ ప్రజల భద్రతకు అత్యంత



ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. నిమజ్జన కార్యక్రమాల్లో ప్రజలు పోలీసులకు సహకరించి భద్రతా నిబంధనలు పాటించాలని ఎస్పీ కోరారు.ఈ పరిశీలనలో ఆత్మకూరు డీఎస్పీ రామంజి నాయక్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ అశోక్, సంబంధిత పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్ఏఆర్ఎస్‌ను కాపాడాలి--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 15 : ఆర్ఏఆర్ఎస్ నుంచి తాత్కాలిక కలెక్టరేట్‌ను వెంటనే



తరలించాలని, నూనెపల్లె మార్కెట్ యార్డులో టీడీపీ కార్యాలయానికి కేటాయించిన రెండు ఎకరాల భూమిని రద్దు చేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ డిమాండ్లతో చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమానికి ప్రజలు, రైతులు, యువత నుంచి విశేష స్పందన లభించింది.రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ, 125 ఏళ్ల చరిత్ర కలిగిన ఆర్ఏఆర్ఎస్ రైతులకు, వ్యవసాయ పరిశోధనకు కీలకమన్నారు. కలెక్టరేట్‌ను అక్కడి నుంచి తరలించి ఆర్ఏఆర్ఎస్‌ను పరిరక్షించాలని కోరారు. మార్కెట్ యార్డు భూమిని రైతులు, ప్రజా అవసరాలకే వినియోగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, టిడ్కో ఇళ్లు--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 15: అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇంటి స్థలం, టిడ్కో ఇల్లు అందేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నంద్యాలలోని ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్‌లతో కలిసి ఇళ్ల స్థలాలు, టిడ్కో ఇళ్ల కేటాయింపుపై సమీక్ష నిర్వహించారు.నంద్యాల పట్టణంలోని టిడ్కో ఇళ్లలో ఖాళీగా ఉన్న వాటిని అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా కేటాయించాలని సూచించారు. ఇంటి పట్టాల కోసం ఆన్‌లైన్‌లో దాదాపు 7 వేల మంది దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హతలను నిర్ధారించాలని ఆదేశించారు. అర్హులైన వారికి త్వరితగతిన పట్టాలు మంజూరు చేసేలా ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు.కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులకు ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్, టిడ్కో, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధికి కృతజ్ఞతలు--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 15 - మహానంది మండలం బుక్కాపురం గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు ఆవులపాటి వేణుగోపాల్ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి జనసేన పార్టీ నాయకులు, మెగా యూత్ ఫోర్స్ శ్రీశైలం నియోజకవర్గ అధ్యక్షులు మారెడ్డి రామయ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఆపదలో ఉన్న కుటుంబానికి ప్రభుత్వం ద్వారా సహాయం అందేలా చొరవ చూపిన ఎమ్మెల్యే మానవతా దృక్పథం అభినందనీయమని మారెడ్డి రామయ్య పేర్కొన్నారు. ప్రజల సమస్యల పట్ల స్పందిస్తూ సేవలందిస్తున్న ఎమ్మెల్యేకు మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

## సంజామలలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 15: సంజామల పట్టణంలో దీర్ఘకాలిక మురుగునీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు చేపట్టిన అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ పనులను రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.డ్రైనేజీ పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనుల సమయంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా



జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డ్రైనేజీ వ్యవస్థ పూర్తయితే పట్టణంలో పారిశుధ్యం మెరుగుపడి మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

## నవ నారసింహులకు అభిషేకం--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 15: తెలుగు పేటలోని శ్రీ మద్దులేటి లక్ష్మీ నృసింహా స్వామి దేవస్థానంలో స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మూలమూర్తికి పంచామృత అభిషేకం అనంతరం దాతల ఆధ్వర్యంలో నవ నారసింహులకు అభిషేకం చేశారు. స్వామివారిని వస్త్రాలు, పూలమాలలతో అలంకరించి నివేదన, మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం అర్చకులు భక్తులు, దాతలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**